

2 లో

## గరిడేపల్లి చెరువులో నీటి కుక్కల సందడి

- ఆసక్తిగా తిలకించిన స్థానికులు..

సెల్‌ఫోన్లలో చిత్రీకరణ

- నాగార్జునసాగర్‌లో కనిపించే అరుదైన దృశ్యం మండల కేంద్రంలో ప్రత్యక్షం



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 19 సెప్టెంబర్ 2026 పేజీలు:12

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను

## '- మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి'

- ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం..
- ఇంటి స్థలాలు వచ్చేవరకు జర్నలిస్టులకు మద్దతు..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి..








**నల్లగొండ (కలెక్టరేట్), సెప్టెంబరు 18 (ప్రజాజ్యోతి):** నల్లగొండలో 30 ఏళ్ళుగా ఇంటి స్థలం పొందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జర్నలిస్టులకు తక్షణమే ఇంటి స్థలమిచ్చే బాధ్యతను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కోసం టి యూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలను శుక్రవారం నాడు కలెక్టరేట్ ఎదుట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూనే తమ కుటుంబంలో బాధలు ఉన్నప్పటికిని, కుటుంబ సభ్యులకి అనారోగ్యం ఉన్నప్పటికిని బయటికి చెప్పుకోకుండా ఈరోజు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుంటారని అన్నారు. అలాంటి జర్నలిస్టులకు నల్లగొండలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి ఏమి ఇబ్బ ఇబ్బంది ఉందని ప్రశ్నించారు. హైదరాబాద్ వంటి నగరంలో కోట్ల రూపాయల విలువైన భూములతో పాటు, నల్లగొండలో విలువైన స్థలాలు ఇండ్లు క్రమబద్ధీకరణ పేరుతో అడ్డికి పావుశేరు అన్న విధంగా కట్టబెడుతున్న ప్రభుత్వం జర్నలిస్టులకు 200 గజాల నుంచి 300 గజాల ఇంటి స్థలాలు ఇస్తే నష్టం ఏమీ ఉంటుందని అన్నారు. మిగతా 2 లో

# నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే బాధ్యతను - మంత్రి కోమటిరెడ్డి తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి







30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా నల్లగొండ నియోజకవర్గం నుంచి ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండలో జర్నలిస్టులకు నల్లగొండలో ఇంటి స్థలం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. నల్లగొండలో జర్నలిస్టు చేసిన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, పోరాటం సఫలీకృతం 1 కావాలని ఆకాంక్షించారు. నల్లగొండలో జర్నలిస్టులకుఇంటి స్థలం లేని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. గతంలో శాసనమండలిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రస్తావించానని, రాబోయే శాసన మండలి సమావేశాల్లో కూడా ఓసారి ప్రత్యేకంగా నల్లగొండ జర్నలిస్టుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులో తరపున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ దీక్షలకు 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగిశ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు తేలు అన్న రవి, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజీయుద్దీన్, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీభావం తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్రెడ్డి, యూసూఫ్బాబు, యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నాయకులు జక్కల పరమేష్, దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, ఎస్కే సలీం, జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, చల్లా సాం బశివారెడ్డి, జనార్ధన్రెడ్డి, ఆర్. అంజయ్య గౌడ్, మదనాచారి, పిట్టల రామకృష్ణ, కత్తుల యాదగిరి, వంగాల శ్రీనివాస్లి, చింత యాదగిరి, సయ్యద్, తెలగమల్ల దశరథ, రమేష్ కం చనపల్లి చంద్రశేఖర్, చెనగోని గిరిప్రసాద్. మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, వినోద్, మధు, సైదాచారి, లింగయ్య, సుధాకర్, స్రవంతి, వెంకన్న, గుండాల యాదగిరి, ఈశ్వర్, ప్రవీణ్, సూరారపు రాంప్రసాద్, ఉపేందర్, ముచ్చర్ల విజయ్, యుచ్చర్ల శ్రీను, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, బోగరి రామకృష్ణ, వెంకట్ రెడ్డి,స్వామి, సోమ చంద్రశేఖర్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# గరిడేపల్లి చెరువులో నీటి కుక్కల సందడి

మొదటిపేజీ తరువాయి



**గరిడేపల్లి,సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని గరిడేపల్లి తాళ్లచెరువులో గురువారం నీటి కుక్కలు(ఒటర్లు) సందడి చేశా యి.చెరువులో నీటిపై వేగంగా ఈదుతూ,అప్పుడప్పుడు ఒడ్డు కు వచ్చి సంచరిస్తూ కనిపించడం తో స్థానికులు,అటుగా వెళ్తున్న ప్రజలు ఆసక్తిగా తిలకించారు. పలువురు వాటిని తమ సెల్ఫో న్లలో చిత్రీకరించారు.సాధారణం గా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే నీటి కుక్కలు తాజాగా గరిడేపల్లి తాళ్లచెరువుతో పాటు రావిచెరు వు,పొనుగోడు చెరువుల్లోనూ కనిపిస్తున్నట్లు స్థానికులు తెలిపా రు.చెరువుల్లో నీటి లభ్యతతో పాటు వాటికి అవసరమైన ఆహారం సమృద్ధిగా ఉండటం తోనే ఇవి ఈ ప్రాంతాలకు వచ్చినట్లు చెరువు చైర్మన్ చామకూరి దశరథ్ తెలిపారు. అరుదుగా కనిపించే ఈ వన్యప్రాణులు మండల కేంద్రంలోని చెరువుల్లో ప్రత్యక్షం కావడంతో స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.నీటి కుక్కల సంచారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా వాటి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రకృతి ప్రేమికులు, స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులే

### - షేక్ బందగి త్యాగం దొర ఇసునూరి రామచంద్రారెడ్డి పతనం సాయుధ పోరాట ప్రతిరూపం

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్

**ఆలేరు సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం రాత్రి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆలేరు పట్టణానికి వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా బస్సుయాత్ర బృందం పట్టణంలో అమరవీరులకు స్థానిక బస్టాండ్ వద్ద నివాళులర్పించారు. ముందుగా సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు ఘనగాని మల్లేశం గారు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన సభ జరిగింది ఈ సభకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులు అని భారతదేశ చరిత్రలో సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామ్య హక్కుల కోసం, దొపిడికి, వెట్టి చాకిరి వ్యతిరేకంగా విముక్తి సాగిన గొప్ప ప్రజా ఉద్యమాలలో ఒకటని అన్నారు. నిజాం పాలనలోని భూస్వామ్య వ్యవస్థలో రైతులు, కూలీలు, పేద ప్రజలు ఎదుర్కొన్న వెట్టి చాకిరీ, అక్రమ పన్నులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలు సంఘటితమై పోరాటం సాగించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం లో అనేకమంది బలిదానాలతో పది లక్షల ఎకరాల భూమి రైతులకు పంచబడిందని వ్యక్తి చాకిరిని నిర్మూలించబడిందని కౌలుదారు రక్షణ చట్టం తీసుకువచ్చారని అంతేకాకుండా దేశవ్యాప్తంగా ఈ పోరాట ప్రభావంతో దున్నేవానికి భూమి అని నినాదం భారతదేశ వ్యాప్తంగా వ్యాపించినది అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ ఈ పోరాటం హిందూ ముస్లింల పోరాటంగా చరిత్రను వక్రీకరించే కుటిల ప్రయత్నం చేస్తున్నారని శవాల మీద పేలాలు ఎదుర్కొనే విధంగా అమరవీరుల రక్తంతో తడిసిన ఈ నెలలో ఓట్లు దండుకోవడం కోసం బిజెపి పాలకులు నీచ రాజకీయగలకు పాల్పడుతున్నారని అన్నారు ఈ సాయుధ పోరాటంలో నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పత్రికలో వార్తలు రాసినందుకు నిజాం రజాకార్ల గుండాలు చేతిలో అతి కిరాతకంగా హత్య చేయబడ్డ షోయబుల్లా ఖాన్ ఏ మతం అని ఆయన ప్రశ్నించారు నిజాంకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లి నిజాంపైనే దావా గెలిచిన అక్కసుతో దొరల చేతిలో బలి అయిన షేక్ బంధ వీధి ఏ మతం అని ఆయన ప్రశ్నించారు లక్షల ఎకరాల భూమి చేతిలో పెట్టుకొని అరాచకాలు సాగిస్తు సాయుధ రైతాంగ వీరుల చేతిలో హతం చేయబడ్డ ఇస్నూరి రామచంద్ర రెడ్డిది ఏ మతం అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాటం కులాల మధ్య మతాల మధ్య జరిగిన పోరాటం కాదని తెలంగాణ ప్రాంత విముక్తి కొరకు వ్యక్తి చాకిరి కి వ్యతిరేకంగా బానిసత్వానికి వ్యతిరేకంగా భాషా సంస్కృతిలపై దాడికి వ్యతిరేకంగా జరిగిన ఒక మహోత్సరమైన పోరాటమని ఆ పోరాటానికి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులని ఈ మధ్యలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆ విషయం తెలుసా అని 50 సంవత్సరాలు గడిచిపోయింది చరిత్ర అంతా మర్చిపోయారు అని బిజెపి పాలకులు చరిత్రను వక్రీకరించే విధంగా నీచ రాజకీయాలు చేస్తే తెలంగాణ సాయుధ పోరాట అమరుల రక్తం మరుగుతుందని వాళ్ళ వారసుల చేతిలో బిజెపికి ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులకు గుణపాఠం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు .ఈ



కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాటూరి బాలరాజు దాసరి పాండు సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మోరి గాడి చంద్రశేఖర్ పట్టణ నాయకులు మోరిగాడి రమేష్ మండల నాయకులు జూకంటి పౌలు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ బుర్రు అనిల్ వడ్డేమాన్ బాలరాజు మోరీగాడి అజయ్ కాసుల నరేష్ చేన్న రాజేష్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు యాసారపు ప్రసాద్ వడ్డేమాన్ విప్లవ్ మాదాని నవీన్ ఎండి మథిన్ ఎండి ఖలీల్ కటకం సుదర్శన్ కొరటూరి ఉపేందర్ బొమ్మ కంటి లక్ష్మీనారాయణ మహిళా సంఘం నాయకులు మొరిగాడి స్వరూప మొరిగాడి భాగ్యలక్ష్మి కో ఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ ఇర్ఫానా మురిగాడి స్వరూప ఘనగాని భాగ్యమ్మ అంజమ్మ మైలారం కళ్యాణి అయిలి చంద్రకళ శ్వేత శ్వేత తెల్ల మోహన్ పరుష నాగరాజు మిట్ట శంకరయ్య గనగాని రాజు కోల సదానందం కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం ప్రారంభం సర్పంచ్ మొగాలగాని నరసయ్య

**ఆలేరు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హైదరాబాదు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత కమిటీ పరీక్షల శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మొగలగాని నర్సయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించమని డాక్టర్ ఉమామహేశ్వర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరికి అతి త్వరలో పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మౌనిక సురేష్, పంచాయతీ కార్యదర్శి కనకరాజు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌పై వివాదాస్పద పుస్తకం..

## హమారా ప్రసాద్ అరెస్ట్ పై హర్షం

### - చట్టపరమైన చర్యలను స్వాగతిస్తున్నాం: చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు, పుస్తక ప్రచురణకు సంబంధించిన వ్యవహారంలో హమారా ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచే ప్రక్రియ చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తెలిపారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ... ఈ విషయంలో చట్టపరమైన చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అంబేద్కర్ ను అవమానించేలా ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న పుస్తక ప్రచురణ, ఆవిష్కరణ అంశంపై దళిత, బహుజన సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో, ఎలాంటి అల్లర్లకు తావులేకుండా శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశాయని వెంకన్న పేర్కొన్నారు. ఈ క్రమంలో అరెస్టు వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన దళిత సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని, రాజ్యాంగంపై జరిగే చర్చలు, విమర్శలు సైతం చట్టపరమైన హద్దుల్లోనే ఉండాలని అన్నారు. అంబేద్కర్‌పై వివాదాస్పదంగా ఉన్న పుస్తకాన్ని విడుదల చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం రచయిత అరెస్టు, పుస్తక ప్రతుల స్వాధీనం తదితర చర్యలను కోర్టుకు వివరించింది. అంబేద్కర్‌పై విమర్శల పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరిగితే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నించాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యత అని వెంకన్న అన్నారు.దళిత, బహుజన వర్గాలుఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలుతమ హక్కులు, రాజ్యాంగ విలువల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యక్తులపై దూషణలకు కాకుండా రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో ఉద్యమాలు నిర్వహించడం ద్వారానే ప్రజాస్వామ్య విలువలను కాపాడగలమని తెలిపారు.హైకోర్టు పరిణామాలు, పోలీసుల చర్యలు చట్టపరమైన ప్రక్రియలో భాగమని పేర్కొంటూ, ఈ వ్యవహారంలో తదుపరి నిర్ణయాలు న్యాయస్థానాల పరిధిలోనే ఉంటాయని తెలిపారు.

# రైతు వ్యతిరేక విధానాలపై "సమరానికి సిద్ధం"

## పోచంపల్లిలో ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**




ఖమ్మంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, పీవైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపునిచ్చారు. శుక్రవారం పోచంపల్లి మండల కేంద్రంలో మహాసభల ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిట్టుబాటు ధర, కౌలు రైతుల సమస్యలు, గ్రామీణ ఉపాధి అవకాశాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, కూలీలు, యువత, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొత్త బాబు, రచ్చ వెంకటేష్, అచ్చయ్య, తంగిర సత్తయ్య, మేకల వెంకటేష్, ఆర్. ఉదయ్, పోతగల బాలయ్య, గోరుగంటి లింగయ్య, చింత లక్ష్మయ్య, గంటీల బాలయ్య, రావుల చిన్నయ్య, చింతకింది నగేష్, చీరాల నర్సింహా, గుండెగోని నర్సింహా, రావుల పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# హోమియో ఆసుపత్రిపై నిర్లక్ష్యం ఎందుకు?

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిలో వెంటనే రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసుపత్రిని పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. గత నాలుగేళ్లుగా రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం, మందుల నిల్వల్లో గడువు ముగిసిన మందులు ఉండటం, సిబ్బందికి 11 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే వైద్యుడిని నియమించి, నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, పీవైఎల్ నాయకులు మేకల వెంకటేష్, కొత్తబాబు, రచ్చ వెంకటేష్, గోరుగంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర నిత్యస్ఫూర్తిదాయకం

## - గోరేటి వెంకన్న ప్రజా వాగ్గేయ కారుడు

**ఆలేరు , సెప్టెంబర్ 18.**

**(ప్రజా జ్యోతి)**



తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు పోషించిన పాత్ర మరువలేనిదని ప్రజా వాగ్గేయ కారుడు, శాసనమండలి సభ్యులు గోరేటి వెంకన్న అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వాఆధ్వర్యంలో పాలకుర్తి నుంచి ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాట వీర వనితల స్ఫూర్తి యాత్ర గురువారం రాత్రి ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళలు నిజాం నిరంకుశ పాలన, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి తదితర వీర వనితలు తమ పోరాటాలతో మహిళల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా తిరగబడితే సాధించగలమనే విశ్వాసాన్ని తెలంగాణ సాయుధ పోరాటం ప్రజల్లో కల్పించిందన్నారు. ఆ వీరవనితల జీవితాలు, పోరాట చరిత్రను నేటి మహిళలు, యువత చదివి స్ఫూర్తి పొందాలని గోరేటి వెంకన్న పిలుపునిచ్చారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ పాలకుర్తిలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ప్రారంభమైన వీర వనితల స్ఫూర్తి యాత్ర ఆరుట్ల కమలాదేవి స్వగ్రామమైన కొలనుపాక కు చేరుకుని ముగిసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళలు భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని తెలిపారు. మహిళా పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర తో సంబంధం లేని బ్రిటిష్ వారికి, దోపిడి దార్లకు ఆనాడు ఏజెంట్ గా పనిచేసిన మతోన్మాద పార్టీ నేడు చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తూ ప్రజల మధ్య అనైక్యత కు కుట్రలు చేస్తున్నారని నిత్యం మతసామరస్యంతో ఉండే యావత్ తెలంగాణ సమాజం



తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నాటి విరవనితాల పోరాట స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు, గౌరవం, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో వీరవ నితల స్ఫూర్తి యాత్ర బృందం సభ్యులు ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, కే ఎన్ ఆశాలత, బుగ్గ వీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా అధ్యక్షురాలు,అవ్వరు రామేశ్వరి జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, కొలనుపాక గ్రామ సర్పంచ్ యాకమ్మ,రాష్ట్ర కమిటీ సభ్యులు మెరుగు రమణ, వరలక్ష్మి, కొండా అనురాధ, సరోజ, ఆలేరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ ఇర్ఫాన, ఐద్వా నాయకురాలు మోరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, మల్లెపల్లి లలిత, మాయ రాణి , ఆవుల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో మమేకమైన వ్యవసాయ విద్యార్థులు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

గ్రామీణ కృషి అనుభవ కార్యక్ర మం (రావే)లో భాగంగా చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సి టీ, హైదరాబాద్‌కు చెందిన బీఎస్సీ వ్యవసాయ విద్యార్థినులు పొనుగోడులో రైతుల సమస్యలు వ్యవసాయ పరిస్థితులపై అధ్యయనం చేశారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పిఆర్ఏ) ద్వారా గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని వనరులు,నీటి వనరులు, పంటల సాగు,దిగుబడులు, చీడపీడల నివారణ పద్ధతులను గ్రామ పటం,వెన్ డయాగ్రామ్, పైచార్ట్, చిత్రాల ద్వారా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం,సమగ్ర వ్యవసాయ విధానాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త ఎ. కిరణ్ మాట్లాడుతూ..క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక వ్యవసాయ పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేణు, కేవీకే శాస్త్రవేత్తలు డి. ఆదర్శ్, ఎన్. సుగంధి,ఏఈఓ మనోజ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ,రైతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# దోమల నియంత్రణపై అవగాహన

## - జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ నాగరాజు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ నాగరాజు సూచించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతీలాల్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణతో కలిసి పరిశీలించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత టైర్లు, కూలర్లు,కొబ్బరి బొండాలు,ఖాళీ సీసాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని,లెట్రిన్ పైపులకు క్లాత్ కట్టుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ చినగాని సాంబయ్యతో మాట్లాడి మురుగు కాలువల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, సీహెచ్‌వో బి.భాస్కర్‌రాజు పీహెచ్‌ఎన్ రంగమ్మ,డాక్టర్ సాయికుమార్,ఏఎన్ఎం సైదమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టెక్నికల్ బోధన అందించాలి

## - మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి





**ఆలేరు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఉపాధ్యాయుడు ఇప్పుడున్న కాలంతోపాటు అన్ని రంగాల్లో అవగాహన పెంచుకొని విద్యార్థులకు టెక్నికల్ బోధన అందించాలని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనదని మంచి సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఆకారపు జ్యోతిర్మయి, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఆరే సత్యవతి, బూడిద శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, లక్ష్మి కుమారి, పా రెడ్డి సుచరిత, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వడ్డేపల్లి సిద్దేశ్వర్, నరికాడపు రాధిక, సాంబారి రాధిక, హనుమంతుల వెంకటయ్య, కొమ్ము సురేఖ ప్రిన్సిపాల్, గుంటూజు కవిత, జి లలిత, మధ్యల తిరుపతి ,గోడ చైతన్య లకు అభినందనలు తెలియజేసి శాలువాతో



ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యూనియన్ సంఘాల సభ్యులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)**

సకల దేవతలకు ఆరాధ్యుడైన శ్రీ మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆకాంక్షించారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు.అనంతరం మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.కార్యక్రమంలో కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్,మాజీ కౌన్సిలర్ వర్ర వెంకట్ రెడ్డి, కొమ్మనబోయిన శేఖర్ గౌడ్, సురేష్,నాగరాజు,రావుల నరేష్, అనిల్,బాసిరెడ్డి సైదిరెడ్డి, తిరుమల్,షేక్ అఖిల్,కుర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# నూకల జానకి మృతి అత్యంత బాధాకరం

## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**హుజూర్ నగర్,సెప్టెంబర్ 18:(ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉద్యమ మహిళ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు,రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నూకల జానకి మృతి చెందడం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే, శాసనసభ ఎస్టిమేట్ కమిటీ చైర్మన్ నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు. పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నూకల నరేందర్ రెడ్డి సతీమణి నూకల జానకి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు.శుక్రవారం పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. నూకలనరేందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్,పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి,టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, రాజా రమేష్,విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి

**వేములపల్లి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):-**

శుక్రవారం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచ్ జేరిపోతుల మౌనిక సురేందర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి దాతల సహకారం అభినంద నీయమని కొనియాడారు. దాతలకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ లో భరోసా టీం చట్టాలపై అవగాహన సదస్సు





**చండూరు 18 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**

చండూరు విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని, క్రమశిక్షణతో కూడిన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శు క్రవారం నాడు చండూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో విద్యార్థులకు నల్లగొండ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లలపై జరిగే వేధింపుల నివారణ కోసం భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ క్రైం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి వేధింపులు ఎదురైన భయపడకుండా పోలీసులను సంప్రదించాలని ధైర్యం చెప్పారు. భరోసా సెంటర్ కో-ఆర్డినేటర్ మరియు కౌన్సిలర్ జి.నళిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని, గంజాయి డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ... వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్త వహించాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. చట్టం, సైబర్ భద్రత, ఆన్లైన్ వేధింపుల నివారణ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు సహాయం అవసరమైతే 100, 1098 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని, పులిపాటి రాధిక, భరోసా మెడికల్ ఆఫీసర్ నిరోష, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు

**ఆలేరు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మెయిన్ రోడ్డు రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గణేష్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్ ప్రభావతి దంపతులు శుక్రవారం గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా శైలజ రెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన తిరుగుడు శైలజ రెడ్డిని బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా శైలజ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప గించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, పార్టీకి శైలజ రెడ్డి కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షులు వెంకట్, మండల ఉపాధ్యక్షురాలు నూకల సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# న్యూ బంజార హిల్స్ లో పోషణ మాసం వేడుకలు

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలో న్యూ బంజర హిల్స్ తండాలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ వాంకుడోత్ ఝాన్సీ ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, మాట్లాడుతూ. సమాజంలో ఆరోగ్యవంతమైన తరాన్ని అందించడానికి గర్భిణులు, బాలింతలు నిత్యం పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఎదుగుదలలో ఐరన్, కాల్షియం, విటమిన్లు కలిగిన ఆహారం ఎంతో కీలకమని వివరించారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్, ఉపసర్పంచ్ భానోతు శివ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రామ్ రెడ్డి, టీచర్ ఎం మాధవి, వార్డు నెంబర్లు సక్రమ నాయక్, హమాలి, అంగన్వాడీ టీచర్లు ఎన్ బుజ్జమ్మ, జానీ బాయ్, ఏ ఎన్ ఎం, జె సుజాత, ఆశా వర్కర్ జి ఇందిర, ఝాన్సీ, అంజలి, స్వాతి, త్రిష, శాంతి, శారద పాల్గొన్నారు.



# సమస్యల సాధన కోసం 20న, నల్లగొండ లో జరిగే సర్పంచ్ ల సమావేశానికి తరలిరావాలి..!

## - సర్పంచుల సంఘం

## జిల్లా కన్వీనర్ బెజ్జం సాయి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి):**

ఈనెల 20న, నల్లగొండ పట్టణంలో జరిగే జిల్లా స్థాయి సర్పంచుల సంఘం సమావేశానికి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్పంచులందరూ తరలిరావాలని సర్పంచుల సంఘంజిల్లా కన్వీనర్ దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి (సైదులు) కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని బస్టాండ్ పక్కన ఉన్న ఎస్ బి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించనున్న సర్పంచుల సంఘం సమావేశానికి తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనన్నట్లుతెలిపారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం నూతన కమిటీ,జిల్లా అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించడంతోపాటు, సర్పంచులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంపై విపులంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్పంచులందరూ తప్పక హాజరుకావాలని కోరారు.



# ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణలో ఎస్టీయూ

- 80 ఏళ్లుగా విద్యారంగ అభివృద్ధికి నిరంతర కృషి

**గరిడేపల్లి, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి,విద్యా వ్యవస్థ ఆధునికీకరణకు ఎస్టీ యూ ఎనిమిది దశాబ్దాలుగా నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర నాయకులు రామిశెట్టి శ్రీనివాస రావు,మండల అధ్యక్ష,కార్యద ర్శులు మీసాల నరసింహా రావు, గొర్రె నాగరాజు అన్నారు.ఈ నెల 27న హైదరాబాద్‌లో నిర్వహించ నున్న ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవం పోస్టర్‌ను మండలంలోని వెలిదండ, రాయినిగూడెం ఉన్నత పాఠశాల ల్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడిన ఎస్టీయూ,80 ఏళ్లుగా ఉపాధ్యాయుల సేవా సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ విద్యారంగంలో అనేక మార్పుల కు కారణమైందన్నారు.ఉపాధ్యా యుల సంక్షేమం,విద్యా ప్రమాణాల పెంపు,ప్రభుత్వ విద్యారంగ బలోపేతమే లక్ష్యంగా ఎస్టీయూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు.80 వసంతాల వైభవోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎస్టీయూ నాయకులు ఆర్. లక్ష్మయ్య,సీవీ రావు,జానకిరెడ్డి, రంగయ్య,సక్రు,శశికళ,శాంత తదితరులు పాల్గొన్నారు.



# పిల్లాయిపల్లి కాలువ ప్రక్షాళనకు శ్రీకారం

- 48 కి.మీ. మేర పూడికతీత పనులు ప్రారంభం

- రూ.20 లక్షలతో గుర్రపుడెక్క తొలగింపు..

- నెల రోజుల్లో 30 వేల ఎకరాలకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పిల్లాయిపల్లి కాలువకు పూర్వ వైభవం తీసుకు రావడంతో పాటు రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు 48 కిలోమీటర్ల మేర గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత పనులకు శు క్రవారం శ్రీకారం చుట్టారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో, చౌటుప్పల్ దివీఎస్ లేబరేటరీస్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ పనులను చేపడుతున్నారు.బండరావిరాల, పిల్లాయిపల్లి నుంచి పెద్దగాపర్తి గ్రామం వరకు కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించడంతో పాటు కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించనున్నారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను నెల రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు. కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, పూడిక తొలగిపోవడంతో సాగునీరు సాఫీగా ప్రవహించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ కాలువ ద్వారా ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు పూర్తయితే సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉండడంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా సాగు సమయంలో కాలువలో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చేయడం ద్వారా రైతులకు సకాలంలో నీరందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

కాలువలో గుర్రపుడెక్క విపరీతంగా పెరగడం, పూడిక పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ పనులకు ప్రాధాన్యత ఏర్పడింది. కాలువ సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులు



చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ రాధాకృష్ణ, డీఈ కృష్ణారెడ్డి, డీవీఎస్ కంపెనీ ప్రతినిధి గోపి, భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు పాక మల్లేష్ యాదవ్, పిల్లాయిపల్లి సర్పంచ్ పెరుమాళ్ల మహాలక్ష్మి దానయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్, సర్పంచులు భీమిడి ప్రదీప్‌జీ, తూముకుంట చంద్రయ్య, కిసాన్ సెల్ నాయకులు పక్కిరు యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్ల నరేందర్‌రెడ్డి, చిలకల సంతోష్ యాదవ్, చేగూరి ప్రభాకర్, తోట శీను, పడాల సతీష్‌చారి, బద్దం రాజేశ్వర్, కంజర్ల గణేష్, భీరెడ్డి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో ఘనంగా గణేష్ చవితి అన్నదానం రూ. 16,115/- నగదు విరాళం అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్



**దేవరకొండ, సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో శ్రీ గణేష్ చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా, వైభవంగా జరిగింది. గణనాథుని నవరాత్రి మహోత్సవాలలో భాగంగా వార్డు ప్రజలు, స్థానిక యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత శ్రద్ధాసక్తులతో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకకు ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ దైవకార్యంలో భాగస్వాములవుతూ శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు రూ. 16,115/- (పదహారు వేల నూట పదిహేను రూపాయలు) నగదు విరాళాన్ని అందజేశారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ తన ఉదారతను చాటుకున్న నేనావత్ కిషన్ నాయక్ కి ఉత్సవ నిర్వాహకులు, 17వ వార్డు కౌన్సిలర్ పుట్ట మదు మరియు ప్రజలు, భక్తజనాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, నాయకుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ. భక్తిభావాన్ని ప్రచారంలోకి తీసుకురావడంతో పాటు, ప్రజలందరూ కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం మన సాంప్రదాయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. భక్తులందరికీ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు**





ఈ అన్నదాన మహోత్సవంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్, 16వ వార్డ్ కౌన్సిలర్ రూప్ల నాయక్, 17వ వార్డ్ కౌన్సిలర్ పుట్ట మదు, జెల్ల ఆంజనేయులు, జెల్ల వెంకటేష్, శ్రవణ్ నాయకులు నేనావత్ రమేష్ నాయక్, నిరంజన్ నాయక్, అంగోతు సంతోష్ లతో పాటు స్థానిక గ్రామ యువకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గిరిజన సోదరులు, కాలనీవాసులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తాం

## - వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

## - ఆలేరు మున్సిపాలిటీలో ఫాగింగ్ ప్రారంభం

**ఆలేరు సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**





ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు పట్టణ పరిసరాల పరిశుభ్రతకు మున్సిపాలిటీ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో దోమల నివారణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఫాగింగు మిషన్ ప్రారంభించారు. వర్షాకాలంలో దోమల వృద్ధిని అరికట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను నివారించేందుకే ప్రత్యేక పారిశుద్ధ చర్యలు చేపడుతున్నామన్నారు. దోమల నివారణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఫాగింగ్ మిషన్ ను మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించి దోమల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మురికి కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం బ్లీచింగ్ చేయించడం అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహించడం వంటి పారిశుద్ధ చర్యలను త్వరలోనే విస్తృతంగా చేపడుతామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వర్షాకాలంలో పారిశుద్ధ్య నివారణ పై ప్రత్యేక దృష్టి సాధించి అవసరమైన ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో యూనిఫామ్‌ల నాణ్యత పరిశీలన

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే ఉచిత యూనిఫామ్‌ల రూపకల్పనలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పెన్ పహాడ్ ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) అంజయ్య సూచించారు. మండల పరిధిలోని అనాజిపురం తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల కొరకు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో కుట్టిన ఉచిత యూనిఫామ్ దుస్తులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుస్తుల కుట్టు విధానాన్ని, వస్త్ర నాణ్యతను దగ్గరుండి తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం అంజయ్య విద్యార్థులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. మహిళా సమైక్య సభ్యులు కుట్టిన దుస్తుల ఫిట్టింగ్ ఎలా ఉంది, సైజులు సరిగ్గా సరిపోయాయా లేదా అనే అంశాలపై విద్యార్థుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. దుస్తుల నాణ్యత పట్ల విద్యార్థులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఉచిత యూనిఫామ్‌లను మహిళా సంఘాల సభ్యులు ఎంతో బాధ్యతగా, సకాలంలో పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులందరికీ దుస్తులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ఇటువంటి అవకాశాలను కల్పిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకుని సంఘాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు, ప్రతినిధులు, సీసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందే అంజయ్య చిత్రపటానికి పూలమాలలు

**ఆలేరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు అందే అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, పార్టీ సీనియర్ నాయకులు అందే అఖిల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వినాయక నిమజ్జన ఘాట్ ను పరిశీసలించిన అధికారులు

**వలిగొండ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి న్యూస్):**

మండల కేంద్రంలోని అక్కా చెల్లెళ్ళ చెరువు వద్ద వినాయక చవితి సందర్భముగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఘాట్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భముగా స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మంటపం నిర్వాహకులు నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనాలకు తగు ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఆయనతో పాటు తహషీల్దార్ దశరథ, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఆర్ ఐ నాగేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే నాయకులను అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం

# దేవరకొండలో రౌడీ రాజకీయాలకు స్వస్తి పలికే రోజు దగ్గరపడింది.







**దేవరకొండ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి) :**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ఇప్పుడు వాటిపై నిలదీస్తున్న విపక్ష నాయకులను ఊర్లోకి రాకుండా అడ్డుకుంటామనడం దుర్మార్గమని, ఇది ఎవరి జాగీరు కాదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా మండిపడ్డాయి. దేవరకొండ నియోజకవర్గంలో బెదిరింపులు, గూండాగిరీలతో రాజకీయం చేస్తామంటే స్థానిక ప్రజలు అస్సలు సహించరని నాయకులు హెచ్చరించారు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ, ఓట్లేయించుకోవడానికి ఓపిక ప్రదర్శించే పాలకులు... ఇచ్చిన హామీలు తీర్చమంటే రౌడీయిజం చూపిస్తారా? నాయకులను ఊర్లో తిరగనివ్వకపోవడానికి ఇదేమైనా మీ అబ్బసొత్తా? అని నేనవత్ కిషన్ నాయక్ ఘాటుగా ప్రశ్నించారు. హామీలు నెరవేర్చమంటే సమాధానం చెప్పలేని చేతకానితనమే.. ఊర్లోకి రాకుండా చేస్తామనే బెదిరింపుల్లో స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, దేవరకొండ గడ్డపై ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యమే గెలుస్తుందని, ఎవరి దాదాగిరీ ఇక్కడ నడవదని స్పష్టం చేశారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే లీడర్లను అడ్డుకోవడం ఎవరివల్లా కాదని, ఇలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే ఊలేదని తేల్చి చెప్పారు.ఈ రౌడీ రాజ్యానికి తిరుగుబాటే దేవరకొండ ప్రజల సమాధానం అని, నియోజకవర్గ ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడానికి, ప్రజల పక్షాన పోరాడటానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే కొత్త లిఫ్టులు – పిల్లుట్ల రఘు

**- శివగంగ లిఫ్ట్ మరమ్మతులు చేపట్టాలి - హెలికాప్టర్లో తిరిగితే సమస్యలు కనపడవు**

**- మెగా జాబ్‌మేళాల కంటే స్థానిక పరిశ్రమల్లో శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి**

**- రైతుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం - హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు పిల్లుట్ల రఘు**






**చింతలపాలెం, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**

వారం రోజుల్లోపు శివగంగా లిఫ్ట్ లోపాలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే పదివేల మందితో హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు డిమాండ్ చేశారు. శివగంగ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 13 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ, లిఫ్ట్ సక్రమంగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని శివగంగ ఎత్తిపోతల పథకం వద్ద వెంకట్‌గౌడ్, రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రఘు పాల్గొని మాట్లాడారు. పంటల సాగు సమయంలో నీరు అందకపోతే రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లిఫ్ట్ నిర్వహణ, మరమ్మతుల కోసం సుమారు రూ.కోటి నిధులు మంజూరు చేసి నీటిని అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం శివగంగ లిఫ్ట్ నిర్వహణ, మరమ్మతులపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని రఘు ఆరోపించారు. కొత్త ఎత్తిపోతల పథకాలు, భారీ ప్రాజెక్టులపై చూపుతున్న శ్రద్ధ ఇప్పటికే నిర్మించిన పాత లిఫ్టుల నిర్వహణపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన పథకాలు నిర్వహణ లోపాలతో నిలిచిపోతే వాటి ప్రయోజనం రైతులకు ఎలా అందుతుందని నిలదీశారు. రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే మంత్రి క్షేత్రస్థాయిలో సమస్యలను పట్టించుకోవడం లేదని రఘు విమర్శించారు. హెలిక్యాప్టర్లో చక్కర్లు కొట్టడం కాదని, పొలాల్లోకి వచ్చి రైతుల కష్టాలు చూడాలని అన్నారు. శివగంగ ఎత్తిపోతల పథకంలోని సాంకేతిక లోపాలను అధికారులు వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని రఘు ఆరోపించారు. మెగా జాబ్ మేళాల పేరుతో పరిమిత ఉద్యోగాలు కల్పించి ప్రచారం చేసుకోవడం కంటే స్థానిక పరిశ్రమల్లో యువతకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. 13 వేల ఎకరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని శివగంగ లిఫ్ట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించాలని, పాత ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నిధులు కేటాయించి నిరంతరాయంగా సాగునీరు అందించాలని కోరారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని రఘు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నగేష్ రాథోడ్, షేక్ మైబెల్లి, యరబోలు ముక్కంటి రెడ్డి, జగన్ నాయక్, శివారెడ్డి, నరసింహ, యర్రం లక్ష్మారెడ్డి, నరేష్, నరేందర్‌రెడ్డి, రఫీతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయానికి పోతే... ప్రాణం పోయింది...!

## – మద్యం మత్తులో ట్యాంకర్ బీభత్సం.. 4కార్లు, అంబులెన్సు ను ఢీ

## – ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు










**మిర్యాలగూడ, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడికి సహాయం చేసేందుకు మానవత్వంతో స్పందించి వెళ్లిన ఆంధ్ర బాటసారి...అదే సమయంలో మద్యం మత్తులో గ్యాస్ ట్యాంకర్ డ్రైవర్ చేసిన బీభత్సానికి అసువులు బాసిన హృదయ విదా రక ఘటన గురువారం అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి – నార్కట్ పల్లి రహదారిపై నందిపాడు చౌరస్తా వద్ద జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా పొన్నూరు గ్రామానికి చెందిన పోతినేని శ్రీనివాసరావు(36) తన కుటుంబంతో హైదరాబాద్ హయత్ నగర్ లో నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి తన స్వగ్రామం నుండి హయత్ నగర్ కు వెళ్తుండగా మిర్యాలగూడ నందిపాడు చౌరస్తా వద్ద వెంకటేశ్వర్లు అనే వ్యక్తి బైక్ నుండి జారిపడి తీవ్రంగా గాయాల పాలయ్యాడు. మానవత్వంతో స్పందించిన శ్రీనివాసరావు తన కారును పక్కకు నిలిపి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ రాగానే సిబ్బందితో కలిసి క్షతగాత్రున్ని అంబులెన్స్ లో ఎక్కిస్తుండగా, అదే సమయంలో గుంటూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గ్యాస్ ట్యాంకర్ డ్రైవర్ మద్యం మత్తులో ట్యాంకర్ ను నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ శ్రీనివాస్ రావు తో సహా,మరో నాలుగు కార్లను ఢీ కొట్టి అదే వేగంతో అంబులెన్స్ ను ఢీకొట్టాడు. దీంతో శ్రీనివాసరావుకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. అంబులెన్స్ లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ స్వప్న గాయాల పాలయ్యింది. ఆమె తలకు గాయం కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. మిగిలిన కార్లలోని వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. దీంతో చౌరస్తా వద్ద ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని,క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.ట్రాఫిక్ పునరుద్దరించారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ జె. సోమనర్సయ్య తెలిపారు.

# 108 రకాల ప్రసాదాలతో వినాయకునికి నైవేద్యం

## భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు



**నల్లగొండ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నకిరేకల్ పట్టణంలోని గణేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మండలి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శుభసాయం కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, విఘ్నేశ్వరుడికి భక్తిపూర్వకంగా పూజలు చేశారు. అనంతరం స్వామివారికి 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.

**భక్తిశ్రద్ధలతో మహిళల ప్రత్యేక పూజలు**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గణనాథునికి 108 రకాల ప్రసాదాలను సమర్పించడం పూజా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.



**వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు**

వేద పండితులు మురళీశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ గణనాథుడికి పూజలు, నైవేద్య సమర్పణ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గణేష్ మిత్ర మండలి సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్పంజన్ రాజ్,సాయి,నితిన్, బద్రి,, రాము, భాస్కర్ కాలనీ పెద్దలు ,మహిళలు పాల్గొన్నారు.

# పల్లా సుధీర్ రెడ్డి దినకార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మరియు ముఖ్య నాయకులు

**దేవరకొండ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ మండలానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పల్లా నరసింహారెడ్డి కుమారుడు దివంగత పల్లా సుధీర్ రెడ్డి దశ దిన కర్మ (దినకార్యక్రమం) శుక్రవారం దేవరకొండ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సుధీర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... సుధీర్ రెడ్డి చిన్న వయసులోనే అకాల మరణం చెందడం పల్లా నరసింహారెడ్డి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంతానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు సుధీర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి



కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి.వి.ఎన్. రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని దివంగత సుధీర్ రెడ్డికి నివాళులర్పించారు.

## దేవరకొండలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్







**దేవరకొండ, సెప్టెంబర్ 18, (ప్రజా జ్యోతి) :**



దేవరకొండ నియోజకవర్గంలో గణేష్ చవితి నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ హాజరయ్యారు. గణేష్ మండపాల వద్ద శోభాయమానంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో నాయకులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సందర్భంగా వారు గణేష్ చవితి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వినాయక పూజల్లో పాల్గొన్న దైద రవీందర్

**నల్లగొండ సెప్టెంబర్ 18: (ప్రజా జ్యోతి ప్రతినిధి ,)**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో తన నివాసానికి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అల్పాహారాన్ని ఏర్పాటు చేసి, స్వయంగా భక్తులకు అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నామస్మరణతో పరిసర ప్రాంతం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది.





# లడ్డు వేలం దక్కించుకున్న ప్రముఖ న్యాయవాది -సామ రాజేందర్ రెడ్డి

**భువనగిరి, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి)**

భువనగిరి కోర్టులో సందడి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా,భువనగిరి కోర్టు ప్రాంగణంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేలంలో భువనగిరి కోర్టు గ్రంథాలయ సెక్రటరీ సామ రాజేందర్ రెడ్డి ప్రాముఖ్య న్యాయవాది ఉత్సాహంగా పాల్గొని లడ్డును వేలం ద్వారా కొనుగోలు చేశారు. భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకగా భావించే వినాయకుడి లడ్డును కొనుగోలు చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, భక్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు. వినాయకుడి లడ్డు వేలంలో పాల్గొని కొనుగోలు చేయడం ద్వారా సామ రాజేందర్ రెడ్డి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు ఆయనను అభినందించారు.





# మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## - యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి ఆలయ ఆదాయంలో వాటా ఇవ్వాలి

## - ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి: - ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ఆలేరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలకు ఆదాయ వనరులు పరిమితంగా ఉన్నప్పటికీ ప్రజలకు మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సేవలను అందిస్తున్నాయని తెలిపారు.యాదగిరిగుట్టకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన అనేక సేవలను మున్సిపాలిటీ అందిస్తోందని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఆలయ ఆదాయంలో 30 శాతం వరకు గ్రామ పంచాయతీకి కేటాయించేవారని, ప్రస్తుతం మున్సిపాలిటీగా మారిన తర్వాత ఆ విధమైన ఆదాయ వాటా అందడం లేదని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి స్వంత ఆదాయం పరిమితంగా ఉన్నందున ఆలయ ఆదాయం నుంచి నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.యాదగిరిగుట్ట అభివృద్ధి కోసం భూసేకరణలో భాగంగా ఇళ్లు, షాపులు, భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సైదాపూర్‌లోని 329.314 సర్వే నంబర్ పరిధిలో ఉన్న అర్హులైన వారికి పట్టాలు అందించాలని కోరారు. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాదయాత్ర సందర్భంగా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.యాదగిరిగుట్ట అభివృద్ధి పనుల్లో భాగంగా బ్రిడ్జి నిర్మాణం కారణంగా సుమారు 200 మంది వ్యాపారులు తమ షాపుల వారికి ఉపాధి తగ్గిందని తెలిపారు. షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, బాధితుల జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. గతంలో మంత్రి కోమటిరెడ్డి



వెంకట్‌రెడ్డి యాదగిరిగుట్టను సందర్శించిన సమయంలో బ్రిడ్జి తొలగింపు చేస్తామని బాధితుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని తెలిపారు.ఆలేరు మున్సిపాలిటీ పేరుకే మున్సిపాలిటీగా ఉండకుండా అవసరమైన నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ని బీర్ల అయిలయ్య కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్



ఏర్పాటు చేయడం ఆలేరు ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని, ఈ డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం ముందంజలో ఉందని, లబ్ధిదారులు సొంత ఇళ్లు నిర్మించుకొని సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించి, ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ప్రస్తావనకు కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఉథం ఇచ్చారు. యాదగిరిగుట్ట దేవాలయానికి రోజుకు లక్ష మంది భక్తులు వస్తున్నారని అందుకే మున్సిపాలిటీకి నిధులు కేటాయించాలని కోరుతూ 200 షాపులకు ఇబ్బంది కరంగా ఉన్న బ్రిడ్జిని తొలగించాలని కోరారు అదేవిధంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ గా మార్చాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**గరిడేపల్లి,సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) నియోజకవర్గ స్థాయి బాలబాలికల అండర్ 14,17 కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభ ను చాటుతూ మన ప్రాంతానికి,మన రాష్ట్రానికి,మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపా రు.క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి,వారికి అవసరమైన వేదికలు కల్పించడం ద్వారా భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దాలని అన్నారు.గెలుపు,ఓటమిని సమానంగా స్వీకరించే మనోభావాన్ని క్రీడలు నేర్పుతాయన్నారు నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ కావునా ప్రతి ఒక్కరూ లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కను నాటారు.అనారోగ్యంతో మృతి చెందిన అప్పన్నపేట గ్రామానికి చెందిన పెండెం భిక్షం కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఛత్రు నాయక్,ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పైడిమరి రంగనాథ్,సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య,జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, జుట్టుకొండ సత్యనారాయణ,చాంద్ మియా,బండ నర్సిరెడ్డి,సర్పంచులు, ఏడు మండలాల పీడీలు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాల్లు,సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

